# జాతీయ యువజనోత్సవ వేడుకలకు తారా బృందం

**సంగారెడ్డి టౌన్, జనవరి 14, ప్రభాతవార్త:**
మహారాష్ట్రలోని నాసిక్‌లో కేంద్ర ప్రభుత్వ యువజననయవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహించే జాతీయ యువజనోత్సవ శిబిరాల్లో సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన 11 మంది వలంటీర్లు పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం యువతలో జాతీయ సమైఖ్యత, సహకార యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువజనోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కె.పవన్.గౌడ్ నృత్యంలో ఎంపిక కాగా, స్టోరీ రైటింగ్‌లో బి.అరుణ్‌కుమార్, సోలో నృత్యంలో కె.శ్వేత కిరణ్మయి, కబడ్డి విభాగంలో ఎం.సింధు, వి.సంధ్యారాణి, సమ్రీన్‌షేక్, ఎస్.సంధ్యారాణి, ఎం.జ్యోతి, బి.మంజుల, బి.శిరీష ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఒకే ఒకే కళాశాల నుంచి జాతీయ యువజనోత్సవానికి 11మంది ఎంపిక కావడం ఉమ్మడి జిల్లాలోని ప్రథమ మారు అని ఆనందం వ్యక్తం చేశారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# ఫాంహౌజ్‌లో వ్యవసాయంపై దృష్టి సారించిన కెసిఆర్

**-ఎరువులు పంపించాలని ఫర్టిలైజర్ దుకాణ యజమానికి ఫోన్ చేసిన కెసిఆర్**

**ములుగు, జనవరి 14 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌లో వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆదివారం ములుగు మండల పరిధిలోని వంటిమామిడిలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణ యజమాని బాపురెడ్డికి ఫోన్ చేసి ఫాంహౌజ్‌లో పండిస్తున్న పంటలకు కావాల్సిన ఎరువులకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. పంటలకు ఉపయోగపడే ఎరువులను ఫాంహౌజ్‌కు పంపించాలని బాపురెడ్డిని కోరారు. ఈ సందర్భంగా బాపురెడ్డి కెసిఆర్ ఆరోగ్యం ఎలా ఉందని అడుగగా ప్రస్తుతం ఆరోగ్యం బాగానే ఉందని, మరో పది పదిహేను రోజుల్లో ఫాంహౌజ్‌కు వచ్చి అందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజాక్షేత్రంలోకి రావాలని నేతలు ఆకాంక్షిస్తున్నారు.



కిజర్ యాపై క్రికెట్ గోల్డ్ కప్‌ను టోర్ని విజేత జట్టుకు అందచేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**

**జహీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో కొనసాగిన కిజర్ యాపై గోల్డ్ కప్ క్రికెట్ టౌర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిథిగా తన్నీరు హరీష్‌రావు హాజరై ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయిని మరిపించేలా జహీరాబాద్‌లో టౌర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని కిజర్ యాపైని ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయస్థాయికి ఎదిగేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు. బాగారెడ్డి స్టేడియాన్ని ఎంపి, ఎమ్మెల్యే నిధులతో అభివృద్ది చేస్తామన్నారు. టౌర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన ధారసింగ్ ఎలెవన్ సంగారెడ్డి జట్టుకు గోల్డ్ కప్‌తో పాటు 5లక్షల 55వేల చెక్కును మాజీ మంత్రి అందించారు. రన్నర్‌గా నిలిచిన జేబి శేకాపూర్ జట్టుకు గోల్డ్ కప్‌తో పాటు 3లక్షల 33 వేల రూపాయల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, జహీరాబాద్, సంగారెడ్డి శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, జమ్మూ కాశ్మీర్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజాజ్ హుస్సేన్ డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం, మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, టౌర్నమెంట్ నిర్వాహకులు కిజర్‌యాపై తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు భోగి, సంక్రాంతి శుకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని..ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని అకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. పసిడిపంటలతో పరిడ విల్లాలన్నారు. ఈ భోగి పండగ అందరికి భోగాభాగ్యాలు ప్రసాదించాలని కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతలు విరిసిల్లాలి అని భగవంతున్ని కోరుకున్నారు. ప్రజలందరికీ శుభం చేకూరాలని పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలన్నారు.

### సంక్రాంతి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, జనవరి 14, ప్రభాతవార్త:** ఈ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శుభాకాంక్షలను తెలియజేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు సిరిసంపదలతో తులతూగాలని, భోగభాగ్యాలతో, రైతులు పాడిపంటలతో విలసిల్లాలని ఆమె ఆకాంక్షించారు. అంతేగాక సంక్రాంతి పండగ మూడు రోజులుగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మొదటి రోజ బోగి పండగ అంటే బోగ బాగ్యాలతో విలసిల్లాలని, రెండవ రోజు సంక్రాంతి పండగ సుఖసంతోషాలతో, సిరిసంపదలు కలగాలని, మూడవ రోజు కనుమ పండగ అందరు కలిసి, మెలిసి ఆనందంగా ఉండాలన్నదే ఈ సంక్రాంతి పండగ విశేషమన్నారు. ప్రజలందరు సంక్రాంతి పండగను ఆనందంగా ఘనంగా జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని ఎమెల్యే సునీతా లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ, జెడ్పీటీసీ

**శివ్వంపేట, జనవరి1 4 ప్రభాతవార్త:** సంప్రదాయబద్ధంగా ప్రజానీకం ప్రతి సంవత్సరం జరుపుకునే సంక్రాంతి పర్వదినం పండుగ సందర్భంగా మండల ప్రజలకు మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. భోగి, సంక్రాంతి, కనుమ వేడుకలను ప్రజలు కనుల పండుగగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ప్రజలందరూ ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ఈ పండుగను అందరూ జరుపుకోవడం శుభపరిణామమని వారు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి వ్యక్తి పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు హరికృష్ణ, మహేష్‌గుప్త ప్రకటించారు.

## మన సంస్కృతిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్**



కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్ అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త:** మన సంస్కృతిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలో కైట్ ఫెస్టివల్‌ను బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**గజ్వేల్, జనవరి 14 (ప్రభాతవార్త):**
పద్మశాలి యువజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు స్వర్గం రాజేశం, సీనియర్ అడ్వకేట్ కాళీప్రసాద్, సూరం లింగం, గుండు లక్ష్మణ్, గాడిపల్లి పెంటయ్య, యువజన సంఘం కార్యవర్గ సభ్యులు గుండు మల్లేశం, గుండు చంద్రశేఖర్, దావత్ సతీష్‌కుమార్, బొల్లి సదానందం, దేవసాని వాసు, సబ్బని చంద్రమౌళి, మెరుగు శ్రీనివాస్, ఏడెల్లి మహేందర్, శేర్ల నర్సింలు, దేవసాని హనుమాన్‌దాస్, ఏడెల్లి విష్ణువర్ధన్, చెప్యాల నరసింహరాజు, నల్ల శివకుమార్, ఇప్పలపల్లి రవి, దార కృష్ణ, దార రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వైద్యులు మున్సిపల్ కార్మికులు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
వైద్యులు రోగాలు వచ్చిన తర్వాత చికిత్స అందిస్తే.. మున్సిపల్ కార్మికులు రోగాలురాకుండా కాపడుతున్న సామాజిక వైద్యులు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటజిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్వచ్ఛ సర్వేక్షన్‌లో దక్షిణ భారతదేశంలోనే సిద్దిపేటకు క్లిన్ సిటీ అవార్డువచ్చిన సందర్భంగా మున్సిపల్ కార్మికులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్లీనెస్ట్ సిటీ ఆఫ్ తెలంగాణ అండ్ సౌత్ ఇండియాగా సిద్దిపేటకు అవార్డు రావడం చెత్త సేకరణలో సమర్థవంతంగా విధులు నిర్వహించడం మనందరికీ గర్వకారణమన్నారు. శుద్దిపేట స్పూర్తి నిరంతరం కొనసాగాలన్నారు. ఈ అవార్డు సిద్దిపేట ప్రజలకు అంకింతంచేస్తున్నామని..ప్రజల భాగస్వామ్యం లేనిదే అనుకున్న లక్ష్యం నెరవేరడం సాధ్యం కాదన్నారు. సిద్దిపేటను మున్సిపల్ కార్మికులు స్వంతి ఇంటిగా భావించి, శుద్దిపేటగా నిలబెట్టారని తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడుతున్న సఫాయి అన్నా మీకు సలాం.. మున్సిపల్ అధికారులు, సిబ్బందికి చేతులెత్తి మొక్కుతున్నానని పేర్కొన్నారు. ప్రజల్లో మార్పు రావడం వెనుక అధికారులు, ప్రజాప్రతినిధుల కృషి ఉందని అభినందనలు తెలిపారు. సిద్దిపేట స్వచ్ఛత.. పరిశుభ్రత.. పచ్చదనం..సిద్దిపేట నేడు శుద్దిపేటగా మారిందన్నారు. పారిశుధ్య కార్మికుల కష్టం నేడు సిద్దిపేట పరిశుభ్ర పట్టంగా మారిందన్నారు. అవార్డు రావడంలో ప్రజల భాగస్వామ్యం ఒకవైపు.. ప్రజా ప్రతినిధుల చొరవ మరోవైపు..కార్మికుల కష్టం ఎంతో ఉందన్నారు. 22 జాతీయ అవార్డులు సాధించిన ఘనత సిద్దిపేటకే దక్కిందన్నారు. దేశంలోనే పరిశుభ్రమైన పట్టణం ఏది అంటే తెలంగాణలో ఉన్న సిద్దిపేట అని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరాలన్నారు. 2023లో దేశంలో 4416 మున్సిపాలిటీలలో 9వ స్థానంలో హైదారాబాద్ నిలిస్తే..మన దక్షిణ భారతదేశంలో సిద్దిపేట ఫస్ట్ నిలిచిందన్నారు. అవార్డు వస్తే రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభినందన ట్వీట్, ప్రెస్ నోట్ కూడా నోచుకోలేని దుస్థితిఓ ఉన్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




మున్సిపల్ కార్మికునికి స్వీట్లు తినిపిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

# ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో మేలు

**డిడిఎస్ పాత పంటల జాతరలో మోనిమయి సిన్‌హా**

**జహీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** చిరుధాన్యాలలోనే పోషకాలు అధికంగా ఉంటాయని వరల్డ్ సెంటర్ ఫర్ సాలిడారిటి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మనియం సింహా, డిడిఎస్ డైరెక్టర్ రుక్మిణిరావులు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని జాడి మల్కాపూర్‌లో డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు నిర్వహించిన పాత పంటల జాతరకు ముఖ్య అతిథులుగా వరల్డ్ సెంటర్ ఫర్ సాలిడారిటి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మనియంసింహా, డిడిఎస్ డైరెక్టర్ రుక్మిణరావు హాజరై ప్రసంగించారు. అంతరించిపోతున్న పాత పంటలకు డిడిఎస్ నేటి తరానికి అందించి ప్రాణం పోసిందని కొనియాడారు. స్వర్గీయులు డిడిఎస్ వ్యవస్థాపకులు డైరెక్టర్ పివి సతీష్ గత 4 దశాబ్దాలుగా జహీరాబాద్ ప్రాంతంలో డిడిఎస్‌ను స్థాపించి పాత పంటలకు ప్రాణం పోశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు వినోద్ పావురాల, అపర్ణ రాయపోలు, యునెస్కో మీడియా ప్రతినిధి కాంచన మాలిక, మండల వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, ఎంపిపి ప్రియాంక గుండారెడ్డి, సర్పంచ్ పెంటమ్మ వాసుకి వెలవాడి, డిడిఎస్ జాతర కో-ఆర్డినేటర్లు సరసమ్మ, వినయ్ కుమార్,చుక్కయ్య, మహిళా సంఘం సభ్యులు, కెవికె సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మోనిమయనసిన్‌హా

# కొండపోచమ్మ అమ్మవారికి సదర్ పటం

**జగదేవ్‌పూర్, జనవరి 14 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్‌లో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారికి ఆదివారం సదర్ పటం వేశారు. ఇందులో భాగంగా బైండ్ల వారు రంగురంగుల ముగ్గులతో ఆకర్షణీయంగా సదర్ పటంను వేయగా డప్పుచప్పుళ్ళు, బైండ్ల వారి జమడిక మోతలతో భారతివ్వగా శివసత్తులు పూనకాలతో సదర్ పటంలో నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సన్నివేశాన్ని చూడడానికి పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారి ఉత్సవాల ప్రారంభానికి ముందు భోగి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అమ్మవారికి ఆనవాయితీగా సదర్ పటం వేయడం జరుగుతుందని అన్నారు. అంతకు ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి రాగా ఆలయ పూజారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హనుమంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంటేరు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, హరిబాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



నర్సారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పూజారులు, కొండపోచమ్మ అమ్మవారికి వేసిన సదర్ పటం

# కమనీయం.. గోదాదేవి కళ్యాణం

**మెదక్ అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త:**
ధనుర్మాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో శ్రీగోదారంగనాథుల కళ్యాణోత్సవాన్ని ఆదివారం కనుల పండుగలా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదనచార్యుల వేదమంత్రాల నడుమ వైభవంగా జరిగిన కళ్యాణానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దాంతో గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కళ్యాణం సందర్భంగా భక్తులు ఆలపించిన కీర్తనలు అలరించాయి. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్ ఆర్కే.శ్రీనులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, నందిని శ్రీను, బద్రినాథ్, పురుషోత్తం, సకిలం శ్రీనివాస్, నగరం మల్లేశం, దేవేందర్‌రెడ్డి, బాల్‌రాజ్, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

**మోహినిపుర వెంకటేశ్వరస్వామి ఆలయంలో...**

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :**
సిద్దిపేట పట్టణం మోహినిపూర శ్రీ వేంకటేశ్వర స్వామి అలయంలోని జ్ఞాన మందిరంలో గోదాదేవి రంగనాథుల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి ఆదివారం వేదమంత్రోచ్చాణల మధ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈవో విశ్వనాథ్‌శర్మ, చైర్మన్ నగేష్‌విష్ణు, అర్చకులు వెంకటచార్యులు, కృష్ణమాచార్యులు, రఘునాథచార్యులు నర్సింహాచార్యులు, శేషచార్యులు తదితరులు పాల్గొన్నారు.



మెదక్‌లోని శ్రీకోదండ రామాలయంలో శ్రీగోదారంగనాథుల కళ్యాణోత్సవ దృశ్యం



సిద్దిపేటలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా కళ్యాణోత్సవం దృశ్యం



దుర్గభవానిమాత దర్శనానికి బారులుతీరిన భక్తులు(ఇన్‌సెట్ భవానిమాత్)

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

**పాపన్నపేట, జనవరి 14, ప్రభాతవార్త:**
ఏడుపాలయ వనదుర్గ భవాని మాత ఆలయంలో ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని వరుసగా సెలవులు ఉండటంతో ఆదివారం సదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిట లాడాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపి అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జామున ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, రంగు రంగు పూలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఇఓ మోహన్‌రెడ్డిలు ఆలయ సిబ్బందితో కలిసి తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, నాగరాజు శర్మ, మురళి శర్మ, రాజశేఖర్ శర్మలు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తన సిబ్బందితో ప్రత్యేక నిఘా నిర్వహించారు.

## చెక్‌పవర్ రద్దుపై కోర్టు స్టే

**పాపన్నపేట, జనవరి 14,ప్రభాతవార్త:**
మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ జగన్నాథం చెక్ పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ ఈ నెల 6వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. కాగా సర్పంచ్ హైకోర్టును ఆశ్రయించగా చెక్‌పవర్ రద్దుపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఉప సర్పంచ్ అంజలి రాజకీయంగా లబ్ధిపొందేందుకు తన ప్రతిష్టను దిగజార్చేందుకు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ నిబంధన లకు విరుద్దంగా వ్యవహరించి చెక్ పవర్‌ను రద్దు చేయించారని సర్పంచ్ హోకోర్టులో విన్నవించుకోగా కోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ జగన్నాథం ఆదివారం మాట్లాడుతూ విధులను విస్మరించడంతో ఉప సర్పంచ్‌ను గ్రామ సభ్యుల తీర్మానం మేరకు ఉప సర్పంచ్ పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు.

## గాలిపటం ఎగురవేస్తూ విద్యుత్‌షాక్ గురై యువకుడి మృతి

**జోగిపేట, జనవరి 14, ప్రభాతవార్త:** గాలిపటం ఎగురవేస్తూ ప్రమాదానికిగురై ఓ యువకుడు మృతిచెందిన సంఘటన జోగిపేటలో ఆదివారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సంక్రాంతిని పురస్కరించుకొని జోగిపేటలోని మామ ఇంటికి వచ్చిన సుబ్రహ్మణ్యం(35) పిల్లలతో కలిసి బంగ్లపైన గాలిపటాలు ఎగురవేశారు. ఈ క్రమంలో కరెంటు తీగలకు పడ్డ గాలిపటాన్ని తీసేందుకు ప్రయత్నించగా విద్యుత్‌షాక్ తగిలి బంగ్లాపై నుంచి కిందపడ్డాడు. దీంతో గాయపడి అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. అతడి భార్య చాముండేశ్వరిదేవి ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కొండపాక, జనవరి 14, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక శివారులో రాజీవ్ రహదారిపై మెదక్ ఇంజనీరింగ్ కళశాల సమీపంలో జరిగింది. కుకునూరుపల్లి పోలీసులు తెలిపిన వివరాలు. ఆదివారం ఉదయం దాదాపు 6 గంటల సమయంలో సిద్దిపేటకు చెందిన ఉప్పల మెంకటేశం (60)ను గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డుపైననే నుజ్జు నుజ్జయి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు మతిస్థిమితంలేక గత కొద్ది రోజుల నుండి తిరుగుతున్నడని వివరించారు. శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు వారు తెలిపారు. మృతుని భార్య ఉప్పల వనజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటినట్లు తెలిపారు. మృత దేహన్ని పోస్టుమార్టం కోసం సిద్దిపేట అసుపత్రికి తరలించారు.

## ట్రాన్స్‌జెండర్ హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :** ట్రాన్స్‌జెండర్ హత్య కేసులో మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. గత డిసెంబర్ 11న ట్రాన్స్‌జెండర్ వెంకటేష్ అలియాస్ రోజాకు బీర్ తాగించి నిద్రిస్తున్న సమమంలో దిండుతో ముఖంపై ఒత్తి ఉపిరాడకుండా చేసి చంపినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్న క్రమంలో వెంకటేష్ అలియాస్ రోజాది హత్య కేసని తెలిందన్నారు. వెంకటేష్ అలియాస్ రోజా హత్యకు సుఫారి ఇచ్చిన వేదశ్రీతో పాటు హత్యకు సహకరించిన ఇప్పల శేఖర్, రమేష్‌లను కొద్ది రోజుల క్రితం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. అలాగే హత్య కేసులో పరారిలో ఉన్న మరో ముగ్గురు నిందితులు పైతారి రమేష్, కంద్గుల సాయివంశీ, నరేందర్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## గంగమ్మ గుడిలో చోరీ

**బంగారు, వెండి ఆభరణాలు, నగదును దోచుకెళ్లిన దుండగలు**

**కొల్చారం, జనవరి14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామ శివారులోని చెరువుకట్ట సమీపంలో ముదిరాజ్‌లు నిర్మించిన గంగమ్మ గుడిలో దొంగలు హల్‌చల్ చేశారు. శనివారం రాత్రి గంగమ్మ గుడి తాళాలు పగులగొట్టి అమ్మవారి విగ్రహంపై ఉన్న విలువైన బంగారు ఆభరణాలతో పాటు హుండీని పగులగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. దాదాపుగా లక్ష రూపాయల నగదు, అమ్మవారి బంగారు రెండు ముక్కు పుడకలు, వెండి కండ్లను దొంగలు ఎత్తుకెళ్లారు. కొల్చారం ఎస్ఐ మహమ్మద్‌గౌస్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేత, సొసైటీ డైరెక్టర్, ముదిరాజ్ సంఘం నాయకులు రమేష్ మాట్లాడుతూ గంగమ్మ గుడి తాళాలను పగులగొట్టి అమ్మవారి బంగారు రెండు ముక్కు పుడకలు, వెండి ఆభరణాలు, హుండీని పగులగొట్టి నగదును దుండగులు ఎత్తుకెళ్లారని అన్నారు. పోలీసులు అమ్మవారి సొత్తును రికవరీ చేసి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.

# నగరంలో ఘనంగా భోగి పర్వదినం




కుటుంబ సభ్యులతో భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పీపుల్స్‌ప్లాజాలో కైట్ ఫెస్టివల్ లో పతంగి ఎగుర వేస్తున్న మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

**కెపిహెచ్‌బి కాలనీ..** భోగి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకలలో పాల్గొని భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్పొరే టర్లకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బంధు మిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య భోగి పండుగను జరుపుకోవాలని మనసారా కోరుకుం టున్నానని గాంధీ తెలియజేశారు. భోగి నాడు తెల్లవారు జామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారని అంతేకాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి కొత్త మార్గం లోకి పయనించాలని దీని అర్థమని తెలియజేశారు.

**మన సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే పండుగలు గొప్పగా జరుపుకోవాలి: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని**

**బేగంపేట..** మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే పండుగలను గొప్పగా జరుపుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో తలసాని పతంగులను ఎగుర వేసి సందడి చేసారు.చిన్నారుల కు పతంగులను పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మనకు ఉన్నన్ని పండుగలు మరెవరికి లేవని చెప్పారు. ఈ పండుగలు మన సంస్కృతిని మరింత పెంపొందిస్తాయని అన్నారు.వివిధ రకాల వంటకాలు, గంగిరెద్దుల విన్యాసాలు,ప్రతి ఇంటి ముందు రంగు రంగుల రంగవల్లులతో ఎంతో ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటామని అన్నారు. చిన్నా,పెద్దా తేడా లేకుండా పతంగులను ఎగురవేసి సంక్రాంతి సంబురాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల కు పండుగల విశిష్టతను తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్,అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,శ్రీహరి,శైలేందర్, నాగులు, బాబూరావు, ఆనంద్‌పాటిల్, అరుణ్‌భట్, మహేందర్,ఆరీఫ్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# పెరేడ్ మైదానంలో ఆకాశాన్ని అంటేలా పతంగుల పండుగ



స్వీట్ల మేళాలో.. కైట్ ఫెస్టివల్‌ను వీక్షిస్తున్న ఔత్సాహికులు

చేరుకున్న నిపుణులైన అంతర్జాతీయ కైట్ ప్లేయర్స్ 40మంది,వివిద రాష్ట్రాల నుంచి వచ్చిన 60మంది కైట్ ప్లేయర్లు ఆ వేడుకల్లో పాల్గొని వివిధ రకాలైన పతంగులను ఎగుర వేస్తుండటంతో వాటి విన్యాసాలను చూసి ఆనందించేందుకు ప్రజలు పరేడ్ మైదనానికి భారీగా తరలి వస్తున్నారు.రాత్రివేళ సైతం వీటిని ఎగుర వేస్తుండటం అవి ప్రత్యేకంగా కనిపిస్తుండటంతో సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.దీనికి తోడు స్వీటు



**మొదటి పేజీ తరువాయి..**

పరేడ్ మైదానంలో జరుగుతున్న కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు నగర వాసులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కైట్ లవర్స్ తరలి రావడంతో పరేడ్ మైదానంలో సందడిగా మారింది.ఈ ఫెస్టివల్ చూసేందుకు వచ్చే వారికి అందరికీ ఉచితంగా ప్రవేశం కల్పిస్తుండటంతో బస్సులు,మెట్రో రైళ్లలో,వాహనాలలో కైట్ లవర్స్ ఇక్కడికి తరలి వస్తున్నారు.ఇది సోమవారం వరకు కొనసాగుతుండటంతో మరింత సంఖ్యలో నగర వాసులు తరలి వచ్చే అవకాశం ఉంది.అయితే అధికారులు ఇప్పటికే ఈ పరేడ్ మైదానానికి చేరుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెట్రో రైళ్లలో వచ్చే వారి కోసం సూచిక బోర్డులు ఏర్పాటు చేసారు.పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఇక్కడికి తరలి వస్తున్నారు.మూడు రోజుల్లో సుమారు 15లక్షల మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటికే 16దేశాల నుంచి పరేడ్ మైదనానికి ఫెస్టివల్‌లో 400 రకాల మిఠాయిలు నోరూరిస్తున్నాయి. ఇంకో వైపు మూడు రోజుల పాటు ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో కట్టిపడేస్తున్నాయి.కైట్ ప్లేయర్స్ కోసం ఇక్కడ ప్రత్యేకంగా శిభిరాలను ఏర్పాటు చేసారు.

**రెండవ రోజు...**

సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో రెండవ రోజు 26రాష్ట్రాలు మరియూ 10దేశాల నుంచి దాదాపు 400 స్టాల్స్,వివిధ రకాలైన 700 పైగా స్వీట్లు ఇక్కడ అందుబాటులో ఉంచారు. తెలంగాణాలో ఉంటున్న వివిధ వర్గాలకు చెందిన గృహిణులు తయారు చేసిన హోమ్‌మేడ్ స్వీట్లు అందుబాటులో ఉన్నాయి.ఆదివారం వరకు 6లక్షల మంది సందర్శకులు సందర్శించినట్లు నిర్వాహకులు తెలియజేసారు. అర్జెంటీనా, ఇథియోపియా, ఇరాన్,పాలస్తీనా,టర్కీ,ఖజికిస్తాన్,సాయంత్రం గం 6నుంచి గం 9ల వరకు ఏర్పాటు చేసిన విభిన్నమైన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో అలరిస్తున్నాయి.

## ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త : ఆర్టీసీ బస్సు ఫుట్ బోర్డు ప్రయాణిస్తూ ప్రమాదవ శాత్తు కింద పడి గురుత తెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మధుసూధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 10వ తేదిన ఉదయం 7.45 నిమిషాల సమయం లో ఉప్పల్‌రింగ్‌రోడ్డు నుంచి మెహిదిపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సులో గుర్తు తెలియని వ్యక్తి ఎక్కాడు. రాజ్యలక్ష్మి సినిమా దియేటర్ వద్ద యు టర్న్ తీసుకుంటుండగా కండక్టర్ ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తిని టికెట్ తీసుకోమని కోరారు. దీంతో ఆయ వ్యక్తి టిక్కెట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తూ బస్సు కింద నుంచి పడిపోయినట్లు తెలిపారు. ఆర్టీసి డ్రైవర్ ఎ.శ్రీనివాస్ వెంటనే అతనిని అంబులెన్స్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అతనిని గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఉప్పల్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కోసం పూజలు



బడంగ్‌పేట్ కాశీబుగ్గలో పూజలు చేసి 1116 కొబ్బరికాయలు కొట్టిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త: ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ రెండవ విడతగా చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్ర విజయవంతం కావాలని తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆమె భోగి పండుగ రోజు ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌లోనున్న చారిత్రక కాశీబుగ్గ దేవాలయంలో పార్టీ నాయకులతో కలిసి శివునికి ప్రత్యేక పూజలు చేసి రాహుల్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ 1116 కొబ్బరి కాయలు కొట్టారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, గజ్జెల రాంచందర్, పార్టీ సీనియర్ నాయకులు గట్టు మహిపాల్, నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, పెద్దబావి బాబు సుదర్శన్‌రెడ్డి, కొవ్వూరు రాకేష్, సామ భాస్కర్‌రెడ్డి, దాసరి కిరణ్ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు, జంపన

## తిరుప్పావై ప్రత్యేక పూజలు

కంటోన్మెంట్, జనవరి 14 ప్రభాతవార్త : బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో 35 రోజులుగా తిరుప్పావై పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం లక్ష పుష్పార్చన కార్యాక్రాన్ని ఘనంగా నిర్వహించారు. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. కంటోన్మెంట్ ప్రజలు సుఖఃశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆకాంక్షించారు. ఈ కార్యాక్రమంలో ఆనంద్‌బాబు, సదా, రాజు, నారాయణ, బాలరాజ్, బొట్టకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో గంగపుత్రం సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలో పాల్గొన్న శిల్పా రామేశ్వర్ గౌడ్

అడ్డగుట్ట, జనవరి 14 ప్రభాతవార్త: అడ్డగుట్టలోని బోయబస్తీలో గంగపుత్ర సంఘం ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కోడలు శిల్పా రామేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, గంగపుత్ర సంఘం నేతలు పాల్గొన్నారు.

## గాలి పటాల పంపిణి



చిన్నారులకు గాలి పటాలను పంపిణి చేస్తున్న మురళీమోహన్‌సింగ్

అఫ్జల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతియేటా మాదిరగానే ఈయేడు కూడా బాలవీర్ భక్త సమాజ్ ఆద్వర్యంలో చిన్నారులకు తెలంగాణ లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌అశోక్‌సింగ్ గాలిపటాలను అందచేశారు.

## మట్టి ప్రమీదలు పంపిణి



మట్టి ప్రమీదలు పంపిణి చేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అఫ్జల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: అయోధ్యలో సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన అనంతరం దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు దీపాలు వెలుగించేందుకు గాను మహిళలకు మట్టి ప్రమీదలను పంపిణి చేస్తున్నట్లు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్ రావుగుప్త తెలిపారు.ఆదివారం గౌలిగూడచమన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఈనెల 22వ తేదిన దీపాలను వెలిగించేందు ప్రజలకు భజరంగ్‌సేనా తరుపున మట్టి ప్రమీదలను అందచేశారు.ఈకార్యక్రమంలో మధుచౌదరి, వై.శ్రీనివాస్, ఎస్.కె.శర్మ, అరుణ్‌సింగ్, సంగేమేశ్వర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మంచి సమాజంలో గుర్తింపు



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : విద్యార్దులు మంచి క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.పాతబస్తీ ఉర్దూమస్కాన్‌లో ఆదివారం జరిగిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ మొగల్‌పుర బ్రాంచ్ వార్షి కోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.పాఠశాల యాజమాన్యం ఎసిపి రుద్ర భాస్కర్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఎసిపి రుద్ర భాస్కర్‌బాల, బాలికలకు మెమోంటోలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎండి మహ్మద్ సాధిక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అన్ని ఆలయాల్లో రామ భజనలు జరగాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్**



గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి దేవాలయాన్ని శుభ్రంచేస్తున్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా అన్ని పుణ్యక్షేత్రాలు, ఆలయాల్లో 'స్వచ్ఛత అభియాన్' కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి మోదీ పరిశుభ్రతకు పిలుపునిచ్చిన మేరకు ఆదివారం గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయాన్ని స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం మీడియా ప్రతినిధులతో డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ఉపవాస దీక్ష చేపట్టి 500 ఏళ్ళ హిందువుల కల సాకారానికి ప్రతీకగా అయోధ్యలో భవ్య రామమందిర అయోధ్య శ్రీరాముని విగ్రహప్రాణ ప్రతిష్టలో భాగస్వాములు కాబోతున్న కారణజన్ముడు ప్రధానమంత్రి మోదీ అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో రామభజనలు జరగాలని, అన్ని ఇళ్లల్లో దీపాలను వెలగించి, అయోధ్యా రాముడిని పూజించాలని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారని అన్నారు. రాములవారి నామంతో మారుమోగిపోవాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రామ్ లల్లా ప్రాణప్రతి ష్ఠోత్సవం కోసం దేశప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారన్నారు. విగ్రహ ప్రాణప్రతిష్టలో కారణజన్ముడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపవాస దీక్ష చేపట్టి భాగస్వాములు కాబోతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రమేశ్‌రామ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్ నేతలు శ్రీకాంత్, నేతలు చిన్న, ఆకుల సురేందర్, స్వామిరెడ్డి, మహమూద్, సురేశ్, నర్సింహా, ఆనంద్‌రావు, సంతోష్, తేజా, మంగమ్మ, సంయుక్త రాణి, కవి, స్వరూప, జయ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సినీనటుడు శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



సినీనటుడు శోభన్ బాబు జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 14 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో సినీనటుడు శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శోభన్ బాబు సేవాసమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పద్మారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్సార్ వర్మ, సమితి చైర్మన్ తమ్మలి రామ కృష్ణ ఆద్వర్యంలో తార్నాకలో శోభన్ బాబు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి శోభన్ బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. సేవా సమిఇతి చైర్మన్ తుమ్మలి రామకృష్ణ మాట్లాడుతూ శోభన్ బాబు విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల21న రవీంద్రభారతిలో శోభన్ బాబు జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని చెప్పారు.అనంతరం ప్రజలకు స్వీట్లు, పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ సాయి కమారాజు, అభిమా నులు ఆర్కేపురం శ్రీను, అశోక్, గంగాధర్, ప్రసాద్, జగన్, కాజీపేట శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ప్రేమలత, జ్యోతి, అన్నపూర్ణ, సుజాత, రమాదేవి పలువురు పాల్గొన్నారు.

## వృద్దురాలికి అరుదైన శ్రస్త చికిత్స

అఫ్జల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: శ్వాస సమస్యతో భాదపడుతూ ప్రాణా పాయస్థితిలో ఓ ఆసుపత్రికి వచ్చిన ఓ వృద్దురాలికి వైద్యులు ఆరుదైన శ్రస్త చికిత్స చేసి ఆమె ప్రాణాలను కాపాడారు.ఆసుపత్రిలో అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ కార్డియాథోరిసిక్,హార్ట్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ కె.వి.రాజశేఖర్ వివరాలను వెల్లడించారు.ఇటివల రంగు సుబ్బమ్మ(65)చాతి నొప్పి,శ్వాస తీసుకోవడం కష్టతరంగా కావడంతో ఆమె కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించడంతో అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి పెద్దాస్పత్రికి వెళ్లాలని సూచించారు.దీంతో ఇటివల ఆసుపత్రికి రాగా సుబ్బమ్మకు శస్త్రచికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని తెలిపారు.దాదాపు శ్రమించి శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడమన్నారు.వైద్య పరి భాషలో ఈ శస్త్ర చికిత్సను వాల్వ్ స్పేరింగ్ ఆమోమెటి క్,రూట్ రీప్లేస్‌మెంట్(డేవిడ్ ప్రొజిసర్ అంటారని ఆయన తెలిపారు.ఎస్.స్వామి,సన్నీ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ హుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మాదాసు బాలకృష్ణ




నియామకపు పత్రాన్ని అందుకుంటున్న మాదాసు బాలకృష్ణ

నాచారం, జనవరి 14 ప్రభాతవార్త: యూనివర్సల్ హుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మాదాసు బాలకృష్ణను నియమితులయ్యారు. ఈ మేరకు యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆరుట్ల అంజి రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి వాడె రామకృష్ణారెడ్డి,జాతీయ కోషాధికారి బైకెన్ కృష్ణ నియామకపు పత్రాన్ని బాలకృష్ణకు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అధ్యక్షులుగా నియమించడానికి కృషి చేసిన యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు చెప్పారు.

## రెయిన్బో హోంలో సంక్రాంతి వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతికుమార్,ఎస్.శైలజ దంపతులు

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : పాతబస్తీ ఫలక్‌నుమాలోని రెయిన్బో హోం అనాధ బాలికల నిలయంలో ఆదివారం సంక్రాంతి వేడుకలు రిగాయి.పాతబస్తీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతి కుమార్,ఎస్,శైలజ దంపతులు కలిసి బాలికలకు గాలి పటాలు, నువ్వులు పట్టీలు, బెల్లం పట్టీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.ప్రణీత,రితేష్ శ్రీ వాత్సవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అయోధ్య అంక్షింతలు పంపిణీ చేసిన కార్పొరేటర్



కంటోన్మెంట్, జనవరి 14 ప్రభాతవార్త : ఈస్ట్ మారేడ్‌పల్లిలోని పలు అపార్ట్‌మెంట్‌లలో అయోధ్య అంక్షింతలను మోండా కార్పొరేటర్ కొంతం దీపిక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంక్షింతల ప్రధాన్యతను వారికి వివరించారు. ఈ కార్యాక్రమంలో ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ బృందం పాల్గొన్నారు.

## భవానీ పంచపదుల మణిహారం సంపుటి ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: డాక్టర్ భవానీ కృష్ణమూర్తి రచించిన లలితాసహస్రం-భవానీ పంచపదులు మణిహారం సంపుటి' ఆవిష్కరణ సభ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో కాలేజ్ ఆఫ్ కెపీ అస్ట్రాలజీ నిర్వహణలో జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మికవక్త డాక్టర్ అనంతలక్ష్మి హాజరై సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. లలితాదేవి సహస్రనామాలు రూపాలు ఉన్నాయన్నారు. భవానీ తన పంచపదుల స్తోత్ర మణిహారంలో అమ్మవారి నామాలా విశిష్టతను వివరించారని, ప్రతి వారు ఇంటిలోని దేవుడి మందిరంలో ఈ సంపుటిని ఉంచుకుని నిత్యపారాయణం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు నిట్టల కిరణ్మయి, పాండురంగ విఠల్, బాలసుబ్రహ్మణ్యం శర్మ తదితరులు పాల్గొనగా సుధ కొలచల అధ్యక్షత వహించారు. డాక్టర్ రాధా కుసుమ నిర్వహణలో తొలుత కవి సమ్మేళనం, అనంతరం కవిసత్కారం జరిగింది.

## అంబేద్కర్ కళాశాలలో 'జాతీయ యువజన దినోత్సవ వేడుకలు'

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: 'జాతీయ నిర్మాణంలో యువత పాత్ర' అంశంపై వ్యాసరచన, ఉపన్యాస, వక్తృత్వ పోటీలను బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని లిటరరీ, సాంస్కృతిక క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివేకానందుని స్ఫూర్తితో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులఉ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరిశీలకులుగా ఉండి విద్యార్థుల ఆసక్తిని ప్రోత్సహించారు.

## చైనామాంజ అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

సైదాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: నిషేదిత చైనామాంజాను అమ్ముతున్న వ్యక్తిపై కాంచన్‌బాగ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..హాఫీజ్‌బాబానగర్ ఓమర్ కాలనీకి చెందిన మహ్మద్ సమీర్(23) నిషేదిత చైనా మాంజాను అమ్ముతున్న విషయం తెలుసుకున్న పోలీసులు అతడి నుంచి చైనా మాంజాను, చర్కాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



వసంత్‌విహార్ కాలనీలో ముగ్గుల పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు

## వసంత్ విహార్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

**జహీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** పట్టణంలోని వసంత్ విహార్ కాలనీలో సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో మహిళలు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగు ముగ్గులను వేశారు. పోటీలకు న్యాయ నిర్ణేయతలుగా పట్టణంలోని డిగ్రీ కళాశాల లెక్చరర్ శకుంతల డాక్టర్ విజయలక్ష్మిలు వ్యవహరించారు. పోటీల్లో ప్రతిభ చాటిన మహిళలకు శ్రామిక విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు డాక్టర్ విజయ లక్ష్మి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జి విష్ణువర్ధన్, కోశాధికారి ఉపాధ్యాయులు కిషోర్ బాబు, కాలనీ మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో...**



ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, జనవరి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి లో సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని ఆదివారం ఓం శ్రీడిజిటల్ అధినేత వెంకటరమణ సౌజన్యంతో ముగ్గులు పోటీలు నిర్వహించారు. పోచమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన పోటీల్లో గ్రామానికి చెందిన మహిళలు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగు ముగ్గులు వేశారు. పోటీల్లో ప్రతిభ చాటిన మహిళలు, విద్యార్థినులకు నిర్వాహకులు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లింగన్నగారి మల్లప్ప, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, కార్యక్రమం నిర్వహకులుగా బిజెపి మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, ఉప సర్పంచ్ బైండ్ల అంజలి, గ్రామ స్వయం సహాయక బృందాల నాయకురాలు అనిత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పండగ సందడి



పల్లెల్లో గంగిరెద్దులను తిప్పుతున్న దృశ్యం

**పుల్కల్, జనవరి 14,ప్రభాతవార్త:** భోగిపండగను ఆదివారం మండలం లోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండగ లను జరుపుకునేందుకు ప్రజలు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు పిల్లల చదువు, వ్యాపారాలు, ఉద్యో గాల కోసం వెళ్లినవారు సొంత గ్రామాలకు పిల్లా పాపలతో చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది. సూర్యుడు ధనుశ్యరాశి నుంచి మకర రాశి లోకి ప్రవేశించే రోజే ప్రజలు సంక్రాంతి పండగను జరుపుకుంటారు. సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని చిన్నా పెద్ద, ఆడ మగ తేడా లేకుండా పతంగులను ఎగురేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు



మాట్లాడుతున్న అత్తు

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆటో డ్రైవర్లకు న్యాయం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆటో డ్రైవర్లను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఆటోడ్రైవర్లను కావాలనే రెచ్చగొడుతున్నారని పద్దతి మార్చుకోవాలన్నారు. ఆటోడ్రైవర్లు అధైర్యపడాల్సిన అవసరంలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఖచ్చితంగా న్యాయం చేసి తీరుతారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మంచిదే అంటూనే మళ్లీ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారని వాపోయారు. ఆటో డ్రైవర్లకు తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాత కావాలనే రాద్దాంతంచేసేందుకు బిఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మధు, గయాజుద్దీన్,నవాజ్, ఫయాజ్, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ హక్కుల సాధనకు కృషి

**ఝరాసంగం, జనవరి 14, ప్రభాతవార్త:** ముదిరాజ్‌ల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సంగారెడ్డి జిల్లా ముదిరాజన సంఘం అధ్యక్షులు టప్ప కుమార్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ ఆవరణలో 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు టప్ప కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేశంలు మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఐక్యమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో సంఘం కన్వీనర్ కృష్ణ ముదిరాజ్, బాధ్యులు సంగప్ప, తాలుకా అధ్యక్షులు పెద్దొడ్డి శంకర్, ఝరాసంగం, న్యాల్‌కల్, కోహీర్, మొగుడంపల్లి మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సంగన్న, సత్యనారాయణ, అల్గోల్ సత్యనారాయణ, కిష్టయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కేతకిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# నేడు బండ మల్లన్న జాతర



వీరారెడ్డిపల్లి శివారులోని బండమల్లన్న



**మిర్‌దొడ్డి, జనవరి 14, ప్రభాతవార్త**

ప్రకృతి అందాల నడుమ వందలాది సంవత్స రాల క్రితం భక్తుల కోరికలు తీర్చే బండ మల్లన్న మిర్‌దొడ్డి మండలం జంగపల్లి శివారులో వెలిసి భక్తుల కోరికలు నేరవేరుస్తుంది. మిర్‌దొడ్డి మండలం వీరారెడ్డిపల్లి జంగపల్లి ఇరు గ్రామాల పొలిమేరల్లో ఉన్న మల్లన్నబండపై ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన బండమల్లన్న జాతర జరుగుతుంది. దాదాపు 120 ఎకరాల విస్తీర్ణం కలిగి 160 గజాల ఎత్తు కలిగి ఉన్న బండపై పరమేశ్వరుడు మల్లన్న దేవుడిగా అవతరించి ఇక్కడి ప్రజల పాలిట కొంగు బంగారం గా అవతరించాడని ప్రజల విశ్వాసం. విశాలమైన ఈ బండపై రాజరాజేశ్వర స్వామి దేవాలయం, వెంకటేశ్వరాలయం, పాండవుల విగ్రహాలు, హను మాన్ దేవాలయం, నాగదేవతాలయం, పోచమ్మ దేవాలయంతోపాటు పుట్టుగుండం, మల్లన్న పాద ముద్రలతోపాటు ఎన్నో దేవతా విగ్రహాలు దర్శనమి స్తుంటాయి. ప్రతి ఏటా జనవరి మొదటి వారంలో బండపై బోనాల ప్రారంభంతో సంక్రాంతి సంబ రాలు ఆయా గ్రామాల్లో ప్రారంభమై సంక్రాంతి వరకు కొనసాగుతుంది. బండ చుట్టూ ఉన్న గ్రామాలు జంగపల్లి, అల్మాజిపూర్, వీరారెడ్డిపల్లి, చెప్యాల గ్రామాలకు చెందిన ఎడ్లబండ్లు బండపై కొలువు దీరిన మల్లన్న దేవాలయం చుట్టూ ఐదుసార్లు ప్రదక్షిణ చేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. బండపై సహజసిద్ధంగా వెలసిన పుట్టుగుండంలో దశాబ్దాలుగా గడుస్తున్న బావిలో నీరు ఎన్ని కరువు కాటకాలు ఎదురైనా నేటికీ నీరు పుష్కలంగా ఉండ డం మల్లన్న దేవుడి మహిమగా భక్తులు కొనియాడ తారు. పుట్టుగుండంలోని నీరు రైతులు తమ తమ పొల్లాల్లో చల్లినట్లయితే పంటలు విరివిగా పండు తాయని రైతులు చెప్పుకుంటారు. బండమల్లన్న జాతర అనంతరం రెండు రోజుల పాటు, వీరారెడ్డి పల్లి జంగపల్లి జాతర జరుపుకోవడం ఈ రెండు గ్రామాల్లో ఆనవాయితీగా వస్తుంది. మల్లికార్జున దేవాలయం సహజసిద్ధంగా వెలిసిన సొరికెలాంటి బండలోవెలిసిన కారణంగా బండ మల్లన్నగా పేరు ప్రఖ్యాతలుగా ప్రసిద్ధి చెందింది. జాతరకు వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ వంటి జిల్లాల నుంచేకాక బొంబాయి, పూణే, జిల్‌గావ్, నాందేడు వంటి పట్టణాలకు వలస వెళ్లిన వారు సైతం బండమల్లన్నను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. పరమశివుని ఆజ్ఞలేకుండా పార్వతి తండ్రి దక్షరాజువద్దకు వెళ్లిందన్న కోపంతో దక్షణజు పైకి దండెత్తి తిరుగు ప్రయాణంలో అలసిపోయి ఈ బండపై సెద తీరుతుండగా చెమటతో నిండిన దేహాన్ని తడుముతూ చేతికి వచ్చిన చెమటను తీసి విసరడంతో సొరికెలో ఉన్న మట్టి బెడ్డలపై పడడం తో ఓ పసివాడు ఉద్భవించాడని, శివుని మారు చెమటతో బండపై వెలిసినందున బండ మల్లన్నగా పిలవబడి ఇక్కడి భక్తులు కొలిచే దైవంగా వెలిసి భక్తుల పాలిట కొంగు బంగారమై వర్ధిల్లుమని అంత ర్థానమయ్యాడని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కథలుగా చెప్పుకుంటారు. దీనికి నిదర్శనంగా మల్లన్న బండపై పెట్టిన అడుగు ఇప్పటికీ భక్తులకు దర్శనమిస్తుంటుంది.

**భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి**

బండ మల్లన్న జాతర సందర్భంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు పన్యాల వెంకటరెడ్డి, కంచం యాదగిరి, ఎంపిటిసి బాలమల్లేశంగౌడ్‌లు, ఆలయ పూజారి జంగం లింగం, కొమురయ్యలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు పట్టిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు.



గాలిపటాలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## పతంగుల పోటీల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కైట్ ఫెస్టివల్(పతంగుల పోటీలు)ను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు గూడెం మధుసుధన్‌రెడ్డి, ఎండిఆర్ యువసేన ప్రధాన సలహాదారు పృథ్వీరాజ్, అధ్యక్షుడు మధు, తదితరులు పాల్గొన్నారు.

## కాముని గోనయ్యకు ఘన నివాళి



గోనయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ హరికృష్ణ

**శివ్వంపేట, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను నిత్యం చూస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజా నాయకులు కాముని గోనయ్య రాష్ట్ర స్థాయిలో పేరు సంపాదించుకున్నారని శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అభిప్రాయపడ్డారు. కాముని గోనయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామంలో ఆదివారం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రుల వద్ద కాముని గోనయ్య మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని ఎంపీపీ హరికృష్ణ అన్నారు. ప్రజానికానికి సేవలు అందించిన ఘనత దివంగత కాముని గోనయ్య కుటుంబానికే దక్కిందని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబులతో కాముని గోనయ్యకు మంచి సంబంధాలు ఉండేవాని ఆయన గుర్తు చేశారు. మంచి నాయకులు కాముని గోనయ్య అడుగుజాడల్లో ప్రస్తుతం ఉన్న ప్రతి నాయకులు నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, ఎంపిటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, సర్పంచులు చిట్యాల పోచయ్య, రంగేల ఆంజనేయులు, శ్రీధర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, రామారం నర్సింలు, గోనయ్య కుమారులు కాముని శ్రీనివాస్, కాముని అనిల్, కాముని బాలకృష్ణ, లోహిత్, రిషికేష్, గోనయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు హార్మోనియం పెట్టె బహూకరణ

**పటాన్‌చెరు, జనవరి 14, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటి పరిధిలో గత 30 సంవత్సరాలుగా బొల్లారం నివసిస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన కళాకారులు తన తండ్రి కొత్వాల్ జయరాంరెడ్డి జ్ఞాపకార్థం 18వేల రుపాయాలతో హార్మోనియం పెట్టెను బహుకరించారు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ కళాకారులు అంతరిస్తునన టైంలో ప్రోత్సహిస్తూ మాకు హార్మోనియం పెట్టె ఇప్పించడం చాలా సంతోషంగా ఉందని ఆనంద్ కృష్ణారెడ్డి మేలు ఎప్పుడు మర్చిపోమని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

**గజ్వేల్ టౌన్, జనవరి 14 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలకు ఆదివారం బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. వాలీబాల్ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి ముదిరాజ్ జట్టు, ద్వితీయ బహుమతి యాదవుల జట్టు గెలుపొందింది. ఈ సందర్భంగా కీసరి నరేష్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో యువత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

## యువత క్రీడల్లో రాణించాలి

### కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

**తొగుట, జనవరి 14, ప్రభాతవార్త :** యువత క్రీడల్లో రాణించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ ముడికె రాజయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు ముడికె స్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను సీఐ కమలాకర్‌తో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తా యన్నారు. యువత నిత్య జీవితంలో క్రీడలను ఒక దినచర్యగా భావించా లన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంటులు ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు కొమురయ్య, మహి పాల్‌రెడ్డి, విభీషణ్‌రెడ్డి, పిట్ల సత్తయ్య, అక్కం స్వామి, నరేందర్‌రెడ్డి, ప్రేమల, దామోదర్, సయ్యద్ అన్సర్, కనకయ్య, స్వామి యాదవ్, వెంకటరెడ్డి, కొండల్‌రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు రాములోరి అక్షింతలు పంపిణీ



రామయ్య అక్షింతలతో శోభాయాత్రగా తీసుకెళ్తున్న భక్తులు

**కొల్చారం, జనవరి 14 ప్రభాతవార్త:** అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలను గడప గడపకు వెళ్లి భక్తులకు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆధ్యాత్మికభక్తులు జూలకంటి సంగమేశ్వర్, జెడ్పీటీసీ మేఘ మాల సంతోష్, సంగాయిపేట గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయులు బట్టు రాజు అన్నారు. ఆదివారం కొల్చారంతోపాటు వరిగుంతం, సంగాయి పేట, చిన్నఘనపూర్ గ్రామాలలో అయోధ్య రామయ్య అక్షింతలను హను మాన్ ఆలయాల్లోఉంచి పూజలు నిర్వహించిన అనంతరం సంప్రదాయ దుస్తులు ధరించి కాషాయ కండువాలు వేసుకొని శోభాయాత్ర నిర్వహించడం తో గ్రామాల్లో ఆధ్యాత్మికశోభ వచ్చింది. గ్రామాలు శ్రీరామనామ స్మరణతో మార్మోగాయి. అనంతరం గడపగడపకు వెళ్లి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు నాగేందర్, రాజిరెడ్డి, ప్రవీణ్, వెంక టేశం, కృష్ణాగౌడ్, అనంతరాజు, రాజేందర్, భూమేష్, సంతు, కృష్ణ, యాదగిరి, సంజీవులు, మనోహర్, భాస్కర్, బాలకిష్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి, సంజీవరెడ్డి, అంజం, నాగయ్య, తిమ్మన్నగారి ఆంజనేయులు, వడ్ల ప్రభాకర్, బొజ్జ వెంకటరమణ, చిన్న రాములు, రాజాగౌడ్, విజయ్‌గౌడ్, గోవర్ధన్, రిటైర్డ్ టీచర్ ప్రభులింగం, నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి, సోమ నర్సింలు, శ్రీకాంత్, పుల్లబోయిన మల్లేష్, మధుసూదన్ రెడ్డి, నారాగౌడ్, భక్తులు, మహిళా భక్తులు, సంఘమిత్ర యువజన సంఘం సభ్యులు, ఛత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**శ్రీరాంనగర్ కాలనీలో...**

**నర్సాపూర్, జనవరి 14, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని 10వ వార్డు శ్రీరాంనగర్ కాలనీలో ఆదివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో కాలనీలోని ఇంటింటికి తిరిగి శ్రీరామమందిర అయోధ్య అక్షింతలను పంపిణీ చేయడం జరిగింది. ఈ శ్రీరాంనగర్ కాలనీలో 10 వ వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ అధ్వర్యంలో ఇంటింటికి తిరిగి శ్రీరామమందిర అయోధ్య అక్షింతలను, శ్రీరామ మందిర చిత్ర పటాన్ని వితరణ చేయడం జరిగింది. ఈ నెల 22 న అయోధ్యలో శ్రీరామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ అక్షింతలను అప్పటి వరకు పూజచేయవల్సిఉంటుందన్నారు. అయితే ఈ అక్షింతలు అందని వారికి కూడ ఈనెల 20 వరకు పంపిణీ చేయడం జరుగుతుందని కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ తో పాటు11 వ వార్డు కౌన్సిలర్ గోడ రాజేందర్,శక్తి కేంద్రం ఇంచార్జ్ బోర్‌వెల్ రాంరెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



అయోధ్య అక్షింతల పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ తదితరులు



మైకోడ్‌లో అయోధ్య అక్షింతలను పంపిణీ చేస్తున్న రామ భక్తులు

## గడప గపడకు అయోధ్య అక్షింతలు

**మనూర్, జనవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని మైకోడ్, దుదిగొండ గ్రామాల్లో ఆదివారం గడప గడపకు అయోధ్య అక్షింతలను పంపిణి చేశారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని అయోధ్య నుంచి శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సహకారంతో మండలానికి చేరుకున్న అక్షింతలను ఆదివారం ఆయా గ్రామా లకు సరపరా చేయగా మైకోడ్, దుదిగొండ గ్రామాల్లో రామ భక్తులు గ్రామా ల్లోని ఇంటింటికి తిరిగి అక్షింతలను, రామాలయ చిత్రపటాన్ని అందించారు. అంతకుముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు, విజయ్, అఖిలేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:** మకర సంక్రాంతి సందర్భం గా ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-అర్డినేటర్ దాసరి రాజుల అధ ్వర్యంలో చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు. పతంగులు ఎగరవేసే సమయంలో చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పతంగులు ఎగరవేయడం చిన్నారులకు ఎంతో ఆనందాన్ని అహ్లాదాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు బడికోల్ రాకేష్ యాదవ్, నాయకులు చెక్కిళ్ల తరుణ్‌గౌడ్, మొగిలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరస్‌గుత్తిలో ఘనంగా ముగ్గుల పోటీలు



కరస్‌గుత్తిలో ముగ్గుల పోటీలు కొనసాగుతున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, జనవరి 14, ప్రభాతవార్త:** బంజారా విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని పాండురంగస్వామి ఆలయ ఆవరణలో నిర్వ హించిన పోటీల్లో మహిళలు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగు ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చాటిన సుమిత్ర జాదవ్, విజయలక్ష్మి, బిరాదార్ అంబికామాత్రేలకు నాగేందర్‌పాటిల్, అశోక్‌పాటిల్, సుభాస్‌పాటిల్, రమేష్‌పాటిల్, సోపాన్‌రావుపాటిల్ బహుమతులు అంద చేశారు. కార్యక్రమంలో వడ్ల మారుతి, సుసీల్‌పాటిల్, లక్ష్మణ్‌జైస్వాల్, బాలాజీ పాల్గొన్నారు. ముగ్గుల పోటీలను నిర్వహించిన బంజారా విద్యార్థి సంఘం బాధ్యులు మారుతి, రమేష్‌లకు గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు.

## శ్రీరామ భజనలతో హోరెత్తిన కోహెడ వీధులు

**కోహెడ, జనవరి 14, ప్రభాతవార్త:** శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో అయోధ్య శ్రీరామ అలయంలో పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం ఆదివారం కోహెడ మండల కేంద్రంలో గడపగడపకి చేపట్టారు. విశ్వహిందూ పరిషత్, కోహెడ గ్రామ ప్రజల అధ్వర్యంలో శ్రీరామ జయ రామ.. జయజయ రామా అంటూ భజన కీర్తనలు చేస్తూ విస్తృతంగా గ్రామం లోని ప్రతి ఇంటింకి అక్షింతలు అందజేశారు. భారతీయుల ఆకాంక్ష ఈనెల 22న అయోధ్యలో భవ్యమైన దివ్యమైన శ్రీ రామ మందిరంలో భగవాన్ శ్రీ బాల రాముడు కొలువుదీరనున్నాడని తెలిపారు. 500 యేండ్ల భారతీయుల కళ నేరవేరబోతుందన్నారు. రామరాజ్యం రాబోతుందని ఈ శుభ సందర్బాన్ని దేశ ప్రజలందరూ ఒక దీపావళి పండుగలా జరుపు కోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు సూచించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం ఉప సర్పంచ్ యాదవ్ అశోక్,మాజీ జడ్పీటిసి పొన్నాల లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు,మాజీ సర్పంచ్ బొమ్మడి జగన్‌రెడ్డి, మంద రాజయ్య, ముంజ మల్లికార్జున్, ముంజ సంపత్, గుగ్గిల శీను బండ వెంకటస్వామి, వేల్పుల శంకర్, మామిడి కరుణాకర్, ముంజ ప్రకాష్,వార్డు సభ్యులు, డైరెక్టర్లు, ప్రజలు పాల్గొన్నారు.



అయోధ్య రామయ్య అక్షింతలను తీసుకవస్తున్న దృశ్యం

### అక్రమంగా మద్యం విక్రయిస్తున్న

## కిరాణ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**చౌటకూరు, జనవరి 14, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని కొర్పోల్ గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా కిరాణా షాపు ల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మద్యం బాటిళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన దానంపల్లి బాలయ్య (45) కిరాణా దుకాణంలో కింగ్ ఫిషర్ హార్డ్ బీర్ 22 బాటిళ్లు, కింగ్ ఫిషర్ లైట్ 22 బాటిళ్లు, నాకౌట్ స్ట్రాంగ్ బీర్ 11 బాటిళ్లు, ఇంపీరియల్ బ్లూ 14 బాటిళ్లు, ఆఫీసర్ చాయిస్ 10 బాటిళ్లు, డుడ్ డే 8బాటిళ్లు, ఆఫీసర్ చాయిస్ 20 బాటిళ్లు, రాయల్‌స్టాగ్ 50లీటర్లు, దానంపల్లి గోపాల్(41) కిరాణా షాపు లో కింగ్‌ఫిషర్ హార్డ్ బీర్ 18 బాటిళ్లు, కింగ్‌ఫిషర్ లైట్ 40 బాటిళ్లు, నాకౌట్ స్ట్రాంగ్‌బీర్ 17 బాటిళ్లు, సిహెచ్ రాములు(38) కిరాణా దుకాణంలో ఆఫీసర్స్ చాయిస్ 5, ఇంపీరియల్ బ్లూ 5, ఆఫీసర్స్ చాయిస్ 45, గుడ దే 11, నాక్ ఔట్ బీర్ 10, కింగ్ ఫిషర్ హార్డ్ బీర్ 20 బాటిళ్లు, అశోక్‌కు చెందిన కిరాణా దుకాణంలో గుడ్ డే 24, ఎంఎల్ ఆఫీసర్ ఛాయిస్ 40, కింగ్ ఫిషర్ ప్రీమియం 77, నాక్ ఔట్ బీర్ 27 బాటిళ్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు దుకాణాల నిర్వాహకులను సైతం అదుపులోకి తీసుకున్నాన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.



టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి అక్రమ మద్యాన్ని పట్టుకున్న దృశ్యం



ముగ్గులపోటీలో గెలుపొందినవారికి బహుమతులు అందిస్తున్న ఎస్ఐ

# పందిల్లలో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు అందించిన ఎస్ఐ తోట మహేష్

**హుస్నాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామంలో ఆదివారం సంక్రాంతి పర్వదినం సందర్భంగా సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణీతగా వచ్చిన ప్రవీణ్ మహిళలు వేసిన ముగ్గులను చూసి అందరిని అభినందించారు. పోటీలలో పాల్గొన్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు ఎల్లయ్య, బాబు, రాజేశ్వరి, మమత, పద్మశంకర్‌రెడ్డి, గ్రామస్తులు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మన్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

మండలంలోని చౌటపల్లి గ్రామంలో శనివారం రాత్రి సంక్రాంతి పర్వదినం సందర్బంగా మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గ్రామానికి చెందిన 104 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన ప్రధమ, ద్వితియ, తృతియ విజేతలతో పాటు మరి కొంత మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దూబల జగ్గయ్య, చుంచు రాజయ్య, లక్కిరెడ్డి తిరుమల, రాగి కవిత, శోభారాణి, ముక్కెర సంపత్, శ్రీనివాస్, పరందాములు, నాభూషనం, రవి, సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఖిజర్ యాపై టోర్నీ విజేత ధారసింగ్ జట్టు



కిజర్ యాపై క్రికెట్ టోర్నీని తిలకిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**జహీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో ఆదివారం కొనసాగుతున్న ఖిజర్ యాపై గోల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, ఎంపి బిబి పాటిల్, జహీరాబాద్, సంగారెడ్డి శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్ తదితర ప్రముఖులు తిలకించారు. ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి మ్యాన్‌ను ఆసక్తిగా తిలకించారు. ఫైనల్ మ్యాచ్ ధారసింగ్ ఎలెవన్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. 196 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శేఖాపూర్ జట్టు 20 ఓవర్లలో 182 పరుగులకు ఆలౌట్ అయింది. 13 పరుగుల తేడాలో ధారాసింగ్ జట్టు కప్పును, నగదు బహుమతిని కైవశం చేసుకుంది. టోర్ని విజేత జట్టుకు గోల్డ్ కప్పుతో పాటు 5లక్షల 55వేలు, రన్నర్ జట్టు కప్పుతో పాటు 3 లక్షల 33 వేల రూపాయల నగదును సొంతం చేసుకున్నాయి. కార్యక్రమంలో నేషనల్ హాజీ కమిటి సభ్యులు ఐజాజ్ హుస్సేన్, టోర్ని నిర్వాహకులు ఖిజర్ యాపై, జైపూర్ కార్పోరేటర్ మొహమ్మద్ జక్రియా తదితరు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక




ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**కొండపాక, జనవరి 14, ప్రభాతవార్త :** దుద్దెడ గ్రామానికి చెందిన ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతనఅధ్యక్షుడుగా మిద్దె రమేష్ ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల్లోఅధ్యక్షుడుగా మిద్దె రమేష్, ప్రధానకార్యదర్శిగా భాకీ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా పంజాల శ్రీనివాస్, కోశాధికారిగా మిద్దె శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎండి. మొహినుద్దీన్, గున్నాల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, నూనె కుమార్, పెద్దంకుల నరేందర్, మంతూరి నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్బంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గతంలో ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుద్దెడలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పుడు మరింత రెట్టింపు ఉత్సహంతో సేవా కార్యక్రమాలు చెపడతామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎండి జబ్బర్, కాటపాక లింగం, చిలుముల యాదగిరి, శ్రీరాములు, ఆరెళ్ల ప్రదీప్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గన్ని ఘనంగా సన్మానించారు.

## అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

**చేవెళ్ల, జనవరి 15 ప్రభాతవార్త :** అయోధ్య రాముడి పూజిత అక్షింతలను చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో శ్రీరామ మందిర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ మందిర అంక్షితల జన జాగరణ కార్యక్రమం శ్రీరామ నామంతో భక్తిశ్రద్ధలతో భజన కీర్తలతో పాడుకుంటూ కోదండ రామాలయం నుండి గ్రామం లో ప్రతి గడపగడపకు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రాము డి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్బంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలి గించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలమ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవర్లీ బెస్ట్ టీచర్స్ సమస్యలను పరిష్కరించాలి

**చేవెళ్ల, జనవరి 14 ప్రభాతవార్త :**

అవర్లీ బెస్ట్ టీచర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల మోడల్ స్కూల్, కళాశాల అవర్లీ బెస్ట్ టీచర్స్ శ్రీనివాస్ గౌడ్, రమేష్, శివకుమార్‌లు ప్రొఫెసర్ కోదం దరామ్‌ను కలిశారు. ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్లో పనిచే స్తున్న 1241 మంది అవర్లీ బెస్ట్ టీచర్స్‌గా పనిచేస్తున్న వారి యొక్క సమస్యలను కోదండరామ్‌కు వివరించారు. ఉద్యోగ భద్రత కల్పిం చాలన్నారు. అదేవిధంగా 12 నెలల జీతాలను చెల్లించాలని, ఆటో రెన్యువల్ ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధం గా రూ.42వేల వేతనం అందించాలని కోరారు. అనంతరం తెలం గాణ రాష్ట్ర అవర్లీ బెస్ట్ టీచర్స్ తరపున వినతి పత్రం అందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిస్కారం అయ్యే విదంగా చూస్తానని ప్రొఫెసర్ కోదండరామ్ హామీ ఇచ్చారని తెలిపారు.



సర్దార్‌పాపన్నగౌడ్‌కు నివాళులు అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

## సర్దార్‌పాపన్నగౌడ్‌కు ఘన నివాళులు

### కౌండిన్య గౌడ సంక్షేమ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం గౌడ సంఘం నాయకులు సర్దార్‌పాపన్నగౌడ్‌కు 40వ వారం నివాళులు అర్పించారు. సార చిన్న శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు వేముల కేశవ నాధంగౌడ్ విచ్చేసి పాపన్నకు పూలమాళ వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనేయులుగౌడ్, నాయకులు లగ్గోని రమేశ్‌గౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, బానగర్ సురేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, ప్రదీప్‌గౌడ్, కిషోర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నంబియార్‌గౌడ్, కృష్ణప్రసాద్‌గౌడ్, మల్లేశంగౌడ్, సదాశివులుగౌడ్, శ్రావణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీల నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: సీఐ

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్బంగా ఊరెళ్లే వారు దొంగతనాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. చోరీల నివారణకు గాను ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచారం ఆటోకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తిప్పుతున్నామని ఆయన తెలిపారు.. సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో బంగారు, వెండి అభరణాలు, నగదును బ్యాంకుల్లోని లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. ఇంటికి సెంట్రల్ లాక్‌సిస్టమ్ కల్గిన తాళాన్ని అమర్చుకోవాలని, ఊరికి వెళ్లే స్థానిక పోలీస్‌స్టేషన్ పట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే దయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాలకు పకడ్బందీగా లాక్ వేయడంతో పాటు చక్రాలకు కూడా తాళం వేయాలని, తిరిగి ఇంటికి వచ్చే వరకు ఇరుగుపొరుగు వారికి ఫోన్ చేసి వాకబు చేయాలన్నారు. ఊరుకు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేయకూడదని, ఇంటి లోపల లైటు వేసి ఉంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే భద్రత ఉంటుందన్నారు. చెప్పులు తలుపు ముందు వదిలి వేయాలని, పాలప్యాకెట్, పేపర్ వేసేవాళ్లకు ముందుగానే చెప్పాలని లేకుంటే ఇంటి వద్ద వాటిని దొంగలు గమనించి చోరీకి ప్రయత్నించే ఆస్కారముందన్నారు. చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ఆటోకు సూచిక బోర్డు ఏర్పాటు చేసి కాలనీల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో రాచకొండ వాట్సప్ నంబర్ 8712662111 కు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, జనవరి 14, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మినిస్టేడియంలో ప్రిమియం లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బోలింగ్ చేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని ఆయన అన్నారు. క్రీడలు ఆడటం వల్ల యువకులు శారీరకంగా, మానసింగా దృడంగా ఉంటారని ఆయన సూచించారు. పోటీల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకొని అందరు కలిసి కట్టుగా క్రీడాలు ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్‌గౌడ్, బస్వం, తిరుపతిరెడ్డి, బాబర్‌ఖాన్, అందె మోహాన్, ఖదీర్, రవితేజ, నవీన్, సాయివంశీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామస్థులు

**షాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమిలో భవ్య రామమందిరం నిర్మాణం భారతదేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలోని అయోధ్య నుంచి వచ్చిన అక్షిం తలను గ్రామంలో పంపిణీ చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ.... జనవరి 22న బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశంలో ప్రతి ఇంటికి అయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షింతలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేస్తారన్నారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట తర్వాత అక్షింతలు తలపై వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆల య పూజారి వేణు, గ్రామస్థులు జంగయ్య, రమేష్, జయరాం, ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

### ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షుడిగా పండ్ల సుభాష్ మాదిగ

**బషీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాశ్ మాదిగ అద్వర్యంలో ఆదివారం బషీరాబాద్ మండల కేంద్రం లోని ఎం.ఆర్.పి.ఎస్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ, ఉపాధ్యక్షుడు బి.కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై బషీరాబాద్ మండల కమిటీ ఎన్నిక చేశారు. ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల కమిటీ అధ్యక్షుడుగా పండ్ల సుభాష్ మాదిగ, అధికార ప్రతినిధిగా కె.మంజునాథ మాదిగ, ఉపాధ్యక్షులుగా మునియప్ప మాదిగ, జి.శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా హెచ్.సంతోష్ మాదిగ, కార్యదర్శిగా నాగేష్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఘని మాదిగ, కార్యవర్గ సభ్యులుగా దత్తు మాదిగ, బసప్ప మాదిగ, జె.శ్రీనివాస్ మాదిగను నియమించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతి త్వరలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరుగబోతుంది అని గుర్తుచేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తేనే మాదిగ మరియు ఉపకులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ పథకాల్లో అందరికీ సమాన అవకాశాలు వస్తాయని అన్నారు. భారత దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే మాదిగలకు మాత్రం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన దండోరా ఉద్యమం తర్వాతే మాదిగలకు, ఉపకులాలకు స్వేచ్ఛ, ధైర్యం వచ్చాయని అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ సంస్థాగతంగా నిర్మాణం



గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న సంఘం సభ్యులు, గ్రామస్థులు

## రామలింగేశ్వర పొదుపు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**షాద్‌నగర్, జనవరి 14, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం రామలింగేశ్వర పొదుపు సంఘం అధ్యక్షుడు కృష్ణాజీ ఆధ్వర్యంలో గ్రామంలోని హానుమాన్ దేవాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి లక్ష్మీరమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు నిర్వహకులు, గ్రామ పెద్దలు తదితరులు కలిసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శ్రీజ, రెండవ బహుమతి సంగీతలు దక్కిచుకున్నారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి, పాలక వర్గం సభ్యులు, గ్రామస్థులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బైంసా ఎంపిపి రజాక్‌కు ఎంపిపి వైఎస్ఆర్ అభినందన



బైంసా ఎంపిపిగా ఎన్నికైన అబ్దుల్‌రజాక్‌ను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** బిజెపి నుంచి బైంసా ఎంపిపిగా ఎన్నికైన అబ్దుల్‌రజాక్‌ను ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలో అధికారమార్పు జరిగిన తర్వాత జరిగిన మొదటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లీం వర్గానికి చెందిన అబ్దుల్‌రజాక్ నిర్మల్ జిల్లా బైంసా ఎంపిపిపిగా ఎన్నిక కావడంతో ఆయన వెళ్లి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులుగా ఉన్న సుదర్శన్‌రెడ్డి బైంసా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావును కలిసి ఆయన సమక్షంలో బైంసా ఎంపిపి రజాక్‌ను సత్కరించి అభినందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, కాంగ్రెస్ సర్కారు రాజ్యాంగ బద్దంగా స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను విడుదల చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. సబ్‌కాసాత్‌సబ్‌కావికాస్ అనే నినాదం కాదు మాపార్టీ విధానం అని బిజెపి పార్టీపై ప్రత్యర్థి పార్టీల విమర్శలు, అపోహలు మాత్రమే నిరుపిస్తూ బైంసాలో బిజెపి నుంచి రజాక్ ఎంపిపిగా ఎన్నిక కావడం శుభపరిమాణం అని పేర్కొన్నారు. బిజెపి నాయకులు సత్యనారాయణరెడ్డి, నరేశ్, అశోక్, వంశీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘట్‌కేసర్‌లో పోరుగర్జన కరపత్రం ఆవిష్కరణ



ఘట్‌కేసర్‌లో కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** పారిశుద్య కార్మికులను పర్మనెంట్ చేయాలని, డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్లు కల్పించాలని ఎంఆర్‌పిఎస్-టిఎస్ రాష్ట్ర కార్యానిర్వ హక అధ్యక్షులు మీసాల మల్లేశ్ మాదిగ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఆదివారం పోరుగర్జన సభ కరపత్రాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఫిబ్రవరి 24 వ తేదీన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పోరుగర్జనసభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈమేరకు శ్రీనివాస్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మీసాల మల్లేశ్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. అన్ని కులాకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుల, వృత్తిదారులకు న్యాయం చేసిన మాదిగ, ఉపకులాలకు మాత్రం ఏలాంటి ప్రయోజనం కల్గలేదని మల్లేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాలకు చెందిన డప్పు, చెప్పు వృత్తులకు పింఛన్, పారిశుద్య కార్మికును పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తు ఫిబ్రవరి 24న తలపెట్టిన పోరుగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బండారు రాందాస్, తోక బాలయ్య, గంగారం అంజయ్య, కప్పరగళ్ల మహిపాల్, ఇరిటం శ్రీనివాస్, బొడ్డు నర్సింగ్‌రావు, మొల్గురం ఎల్లేశ్, మన్నె నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నరు.

### అంబేద్కర్‌కు ఘన నివాళి

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్- అంకుశాపూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి 43వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. మర్రిపల్లిగూడ గ్రామ ముస్లీం సోదరులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళుల అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షులు గుమ్మడి దుర్గేశ్, ఉపాధ్యక్షులు పడిగెం అంజనేయులు, కోశాధికారి బద్దం శంకర్, సలహాదారులు గుమ్మడి ధనంజీ, బద్దం శ్రీశైలం, శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు బద్దం నాగరాజు, కమిటీ సభ్యులు ఏడుకొండలు, మనోజ్, బద్దం సాయి పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**మాడ్గుల, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని జ్ఞాన పథం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని సద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లు అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వేదికగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆర్కపల్లి గ్రామంలో పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రయాంక రూ.10వేలు మొదటి బహుమతి, చైతన్య రూ.5వేలు రెండవ బహుమతి, మనీష రూ.3వేలు మూడవ బహుమతి గెలుచుకున్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో మాజి ఎంపిపి అన్నపాక జంగయ్య, మాజి సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులు లక్ష్మమ్మ, నాయకులు దండు శ్రీనివాస్ గౌడ్‌అరవింద్, రాములు, జంగయ్య, హైమావతి, హల్సన ఉన్నారు.

## 16న శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర

**శామీర్‌పేట, జనవరి 14, ప్రభాతవార్త** ఈ నెల 16వ తేదీన శ్రీక్షేత్ర గిరి వేంకటేశ్వరస్వామి జాతర జరుగనున్నందున అధికార యంత్రాం గం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. మజీద్‌పూర్-ఘణపూర్ గ్రామాల మధ్య గల శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర ప్రతి ఏటా మకర సంక్రాంతి పండుగ మరుసటి రోజు కనుమ పండుగ రోజున జరుగనున్న సం గతి తెలిసిందే. శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు ఈ జాతరను ఘనంగ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశారు. శామీర్‌పేట-మేడ్చల్ మండలాల సరిహద్దు ప్రాంతంలో శ్రీక్షేత్రగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఉంది. అయితే దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు మేడ్చల్ మండలం ఘణపూర్ గ్రామం తరపున అధికారికంగ జాతర మహోత్సవాన్ని నిర్వ హించటం జరుగుతూ వస్తుంది. అయితే శామీర్‌పేట, మేడ్చల్ మం డలాల్లోని వివిధ గ్రామాల ప్రజలు శ్రీశ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర రోజున వేలాదిగ తరలివచ్చి శ్రీస్వామి వారిని దర్శించుకోవటం జరుగుతుంది. 16న మంగళవారం శ్రీవేంకటేశ్వరస్వామి జాతర జరు గనున్నందున ఆ రెండు మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకోనున్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

**మాడ్గుల, జనవరి 14, ప్రభాతవార్త:** అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణి కార్యక్రమం మాడ్గుల మండల అందుగుల గ్రామలో సర్పంచ్ విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జై శ్రీరాం నినాధాలతో ర్యాలీలు, కలశ శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రమేష్, వెంకటేష్, రాజగోపాల్, పెంటయ్య తదితరులున్నారు.

## కొత్తూర్‌లో ఘనంగా భోగి పండుగ సంబరాలు



భోగి మంటలు వేసిన ప్రజలు

**కొత్తూర్, జనవరి 14, ప్రభాతవార్త :** మూడు రోజుల పాటు జరిగే సం క్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా కొత్తూర్ పురపాలిక కేంద్రంలో తొలిరోజు బోగి వేడుకలను ప్రజలు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు. కొత్తూర్ పురపాలికతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి బోగి పండుగ సంబురాలను ఆదివారం తెల్లవారుజామున బోగిమంటలతో ప్రారంభించి తెల్లవారు జామున లేచి బోగి మంటలు వేశారు. బోగి మంటల చుట్టూ ప్రజలు ఆటపాటలతో సందడి చేశారు. తదనంతరం తమ ఇళ్ల ముందు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో అలంకరించి ముంగిళ్లలో పాలను పొంగించి, చిన్న పిల్లల తలలపై బోగి పళ్లను పోశారు. పిల్లాపాపలు బంధుమిత్రులతో కలిసి రంగురంగుల గాలిపటాలను ఎగురవేస్తూ రకరకాల పిండి వం టలు రోజులను ఆస్వాదిస్తూ రోజంతా ప్రజలు ఆనందోత్సహాలతో గడుపుతూ బోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం



ఘన్‌పూర్‌లోని క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణం

**మేడ్చల్, జనవరి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ శివారులో గల శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజబొల్లారం తండా సర్పంచ్ మాంగ్య నాయక్, ఎంపిటిసి సభ్యురాలు అంకిత రవి నాయక్, ఆలయ కమిటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మునీరాబాద్‌లో ముగ్గుల పోటీలు



మునీరాబాద్‌లో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి

**మేడ్చల్, జనవరి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్బంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. సర్పంచ్ గణేష్, మాజీ ఎంపిపి విజయలక్ష్మీ, ఉప సర్పంచ్ నర్సింగ్ రావు, వార్డు సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### రెస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్‌రెడ్డి

**కుల్కచర్ల; జనవరి 14 ;ప్రభాతవార్త;** క్రీడలతో శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి బొలుసని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాటశాలలో లోకల్ టీమ్స్ చాంపియన్స్ వాలీబాల్ క్రీడలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్బంగా యువకులు స్నేహపూర్వక క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. కుల్కచర్ల మండలంలో అత్యదికమైన క్రీడాకారులు ఉన్నారని వారు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని రాష్ట్ర జిల్లా స్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. తన బిజీ షెడ్యూల్‌ను వదిలి అడిగిన వెంబడే క్రీడల ప్రారంబోత్సవానికి విచ్చేసిన ఆయనను క్రీడాకారులు గ్రామ యువకులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం యువ క్రీడాకారులకు జెర్సీలను అందించారు. కోచ్ శావుకు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ఆటలపై పిల్లలకు మక్కువ నైపుణ్యం ఉన్నా పేదరికం కారణంగా సొంత జెర్సీలు కొనలేని క్రీడాకారులకు జెర్సీలు అందించడం క్రీడల పట్ల ఆయన కనబరుస్తున్న శ్రద్ద అర్థమవుతుందని రాబోవు రోజుల్లో క్రీడాకారులు ఉన్నత స్థానంలో ఉండి గర్వపడేలా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చెలిమిల్ల ఆనందం, కదుమూరి రాంరెడ్డి, రాణా ప్రతాప్ యువజన సంఘం నాయకులు మాలె చెన్నయ్య, పల్లె వెంకట్‌రాములు, పగిడాల నర్సిములు, క్రీడాకారులు లొడ్డ నర్సిములు, పర్సపురం విజయ్, పగిడాల బాల్‌చందర్, లొడ్డ బాలయ్య, ఉమ్మర్, ఫకృద్దీన్, చంటి, బైరం అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన మేకగూడ

**నదిగామ, జనవరి 14, ప్రభాతవార్త:** అయోధ్య రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ హిందూ దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో నదిగామ మండలం మేకగూడలో ఆదివారం అయోధ్య నుంచి తెచ్చిన రాముల వారి అక్షింతలను గ్రామంలో ఇంటింటికి తిరిగి పంచారు. ఈ సందర్భంగా నోముల పద్మారెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరా ముని ఆశీసులతో ప్రజలందరికీ సకల శుభాలు చేకూరాలని అయన భగవంతుడిని వేడుకున్నారు. ఈ అక్షింతల పంపిణీలో షాపురం కృష్ణ బండారి రాజు ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ యాదవ్, కురువ పర్వతాలు కమ్మరి వెంకటేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొ న్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ బోనాలు

**చేవెళ్ల, జనవరి 14 ప్రభాతవార్త :** చేవెళ్లలో నల్లపోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో నల్లపోచమ్మ బోనాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఇంటినుంచి బోనాలను తీసుకుని ఊరే గింపుగా పోతురాజుల విన్యాసాలు, ఆటాపాలతో అమ్మవారికి బోనా లను సమర్పించారు. అమ్మవారికి ఒడి బియ్యాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్య క్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.